# వాస్తవ నేస్తం
తెలుగు దిన పత్రిక
ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా...



విలేకరులు కావలెను
http://vaasthavanestham.com
వాస్తవ నేస్తం
తెలుగు దిన పత్రిక
ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా...
సంప్రదించండి
తెలంగాణ 8099779988
ఆంధ్రప్రదేశ్ 9985337979
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో
వాస్తవ నేస్తం దిన పత్రికలో పనిచేయుటకు ఉత్సాహవంతులైన
- జిల్లా బ్యూరో చీఫ్‌లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టలు
- నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు
- మండల రిపోర్టర్లు కావలెను



సంపుటి : 2 సంచిక : 273 బుధవారం 05 జూన్ 2024 పేజీలు : 8 వెల : 5/-

Published form Adilabad, Circulated by Hyderabad, Rangareddy, Medak, Sangareddy, Siddipet, Nalgonda, Medchal Malkajgiri


# టీడీపీ కూటమి సూపర్ హిట్



## ఏపీలో 164 సీట్లతో చరిత్రాత్మక విజయం.. దజనైనా దక్కని జగన్

- పోటీ చేసిన అన్ని సీట్లలో జనసేన విజయ విహారం
- కూటమికి కనీవినీ ఎరుగని విజయం.. 93.71% సీట్లలో గెలుపు
- ఉమ్మడి జిల్లాల్లో ఖాతా తెరవని జగన్ పార్టీ
- రాయలసీమలోనూ 7 సీట్లకే పరిమితం
- బాబు ప్రమాణం 9న.. కూటమికి 21 ఎంపీ సీట్లు
- నేడు ఎన్డీయే భేటీకి చంద్రబాబు, పవన్

- 2లో

కుమ్మేసిన కూటమి! మారింది. ఈ అలజడికి వైసీపీ గల్లంతైపోయింది. దెబ్బ అదుర్స్... అనిపించింది. 175 నియోజకవర్గాల ఏపీ పొలిటికల్ మ్యాప్‌లో 'ఫ్యాను' ఆన్ అయిన నియోజకవర్గాలను కాగడా పెట్టుకుని వెతుక్కోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇచ్ఛాపురం నుంచి అనంతపురం దాకా ఒకటే పరిస్థితి! జిల్లాలకు జిల్లాలను కూటమి క్లీన్ స్వీప్ చేసింది. వైసీపీ 'సున్నా'తో చతికిలబడింది.

# మూడోసారి నమో



ఎన్డీయేపై ప్రజలు వరుసగా మూడోసారి నమ్మకాన్ని ఉంచారు. ఇది వికసిత్ భారత్‌కు లభించిన విజయం. ఒక ప్రధాని వరుసగా మూడోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం 1962 తర్వాత ఇదే తొలిసారి. తెలంగాణలో బీజేపీ గతంలోకన్నా ఈసారి రెట్టింపు సీట్లు గెలిచింది. ఏపీలో చంద్రబాబు, బిహార్‌లో నితీశ్ ఆధ్వర్యంలో మా కూటమి అద్భుత ఫలితాలను సాధించింది. ఒడిసాలో తొలిసారిగా బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతోంది. కేరళలో తొలిసారి ఖాతా తెరిచింది. అవినీతి నిర్మూలనపై దృష్టిపెడతాం. మరిన్ని భారీ నిర్ణయాలు ఉంటాయి.

సార్వత్రిక ఎన్నికల్లో నరేంద్ర మోదీ ఏకచ్ఛత్రాధిపత్యానికి తెరపడింది! పార్లమెంటు ఎన్నికల్లో దేశవ్యాప్తంగా ఓటర్లు ఎన్డీయేకు పట్టం కట్టారు! ఇది 'మోదీ గ్యారెంటీ' అని పదే పదే హామీ ఇచ్చినా.. బీజేపీని మాత్రం మేజిక్ మార్కును దాటనివ్వలేదు! ఫలితంగా.. ఈసారి కేంద్రంలో సంకీర్ణ సర్కారు ఏర్పాటుకానుంది! సంపూర్ణ ఆధిపత్యం పోయి.. మిత్రులపై ఆధారపడి మాత్రమే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాల్సిన అనివార్య పరిస్థితి బీజేపీకి ఎదురైంది! అదే సమయంలో, ఇండి కూటమి అనూహ్యంగా పుంజుకుంది! కానీ, మేజిక్ మార్కును చేరుకోలేకపోయింది.

5

- ఎన్డీయే హ్యాట్రిక్.. బీజేపీకి 241 మాత్రమే..
- కీలకంగా టీడీపీ, జేడీయూ.. సత్తా చాటిన 'ఇండియా'
- నేడు ఢిల్లీలో ఎన్డీయే భేటీ.. నాయకుడి ఎంపిక
- బీజేపీని దెబ్బతీసిన యూపీ, మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్, రాజస్థాన్, కర్ణాటక రాష్ట్రాలు
- ఎన్డీయేను ఆదుకున్న ఏపీ, బిహార్, మధ్యప్రదేశ్
- దేశవ్యాప్తంగా పుంజుకున్న ఇండి కూటమి
- సెంచరీ మార్కు వద్ద కాంగ్రెస్ దోబూచులు
- వారాణసీలో మోదీకి భారీగా తగ్గిన మెజారిటీ
- రాయ్‌బరేలీ, వయనాడ్‌లో రాహుల్ విజయం
- టీడీపీ, జేడీయూ మా పాత మిత్రులు

## పవర్ ఆఫ్ పవనిజం!

ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలొద్దని వ్యూహం

ఫలితాల్లో కనిపించిన పవన్ కష్టం

2




'జగన్‌ను అధ:పాతాళానికి తొక్కేస్తా. తొక్కకపోతే నా పేరు పవన్ కల్యాణ్ కాదు.. నా పార్టీ జనసేన కాదు" అని చెప్పి మరీ ఫ్యాన్‌కు పాతరేశారు. వైసీపీని ఈడ్చేశారు. జగన్‌కు పగలే పవన్ చుక్కలు చూపించారు.

### జనసేన.. 100% స్ట్రైక్ రేట్!

పోటీ చేసిన 21 స్థానాల్లోనూ గెలుపు

2

## అధికారం నుంచి అధ:పాతాళానికి




- ఫ్యాన్‌కు ఉరి వేసింది జగనే!
- పాతాళానికి పడిన 'ప్యాలెస్' రాజా!
- చరిత్రలో నిలవాలంటూ చారిత్రక తప్పులెన్నో

**అమరావతి**

ఆత్మహత్య చేసుకోవాలనుకున్నవారు ఇంట్లోని ఫ్యాన్‌కు ఉరి వేసుకుంటారు. కానీ, 'ఫ్యాన్'కే ఉరేశారు జగన్! వైసీపీ ఎన్నికల చిహ్నం ఫ్యాన్.. టీడీపీ కూటమి సృష్టించిన సునామీతో ఊడ్చుకుపోయింది. అయితే, ఇదంతా జగన్ స్వయంకృతమే. అవి 2019 ఎన్నిక లు! 'నాకు ఒక్క చాన్స్ ఇవ్వండి ప్లీజ్'..'రాజన్న రాజ్యాన్ని తీసుకొస్తా' అంటూ వైసీపీ నేత జగన్ ప్రజలను ప్రాధేయపడ్డారు. అప్పటికే జగన్‌పై అవినీతి, అక్రమాస్తులు కేసులు ఎన్నో ఉన్నాయి. జైలు జీవితం గడిపారు. -మిగతా2లో

## ఆత్మ విమర్శ చేసుకుంటాం



- తప్పులు దిద్దుకుంటాం'
- 2.70 లక్షల కోట్లు పంచినా... ఆ అభిమానం ఏమైందో ఏమో!
- ఎవరో మోసం చేశారని అనొచ్చు.. ఏం జరిగిందో దేవుడికే తెలియాలి
- కష్టాలు ఎదుర్కొనేందుకు సిద్ధం.. కూటమికి అభినందనలు: జగన్

2

# పవర్ ఆఫ్ పవనిజం!

అమరావతి

"జగన్‌ను అథ:పాతాళానికి తొక్కేస్తా. తొక్కకపోతే నా పేరు పవన్ కల్యాణ్ కాదు.. నా పార్టీ జనసేన కాదు" అని చెప్పి మరీ ఫ్యాన్‌కు పాతరేశారు. వైసీపీని ఈడ్చేశారు. జగన్‌కు పగలే పవన్ చుక్కలు చూపించారు. పోటీ చేసిన అన్ని అసెంబ్లీ, లోక్‌సభ స్థానాలను దక్కించుకుని వంద శాతం స్ట్రైక్ రేటుతో అద్భుతమే చేశారు. జనసేనను గత పదేళ్లలో యుద్ధసేనగా మార్చిన సేనాని ప్రతి అడుగూ ఓ సాహస చరితే. ఐదేళ్లుగా జగన్ ఆరాచక పాలనను అంతం చేయడానికి పవన్ పెద్ద యుద్ధమే చేశారు. పపన్ పవర్ తెలిసిన వైసీపీ తొలినుంచీ ఆయననే టార్గెట్ చేసింది. నాలుగు పెళ్లిళ్లు, దత్త పుత్రుడు, ప్యాకేజీ స్టార్ అంటూ.. వ్యక్తిత్వ హననానికి పెద్దఎత్తున పాల్పడింది. ఆయన రచిస్తున్న పొత్తు వ్యూహ బలం ముందుగానే గుర్తించి వేసిన ఎత్తు ఇది. మరోవైపు 'సింహం సింగిల్‌గా వస్తుంది' అంటూ పొత్తు కుదరకుండా చివరిదాకా వైసీపీ పెద్దలు ప్రయత్నించారు. జన సైనికుల్లోకి కొంతమేర ఈ ప్రచారం పోయింది. దీంతో పవన్ తగ్గుతారని వైసీపీ పెద్దలు అంచనావేశారు. అయినా.. ఆయన 'తగ్గేదే' లేదన్నట్టు జనంలోకి దూసుకెళ్లారు. ఇటు జగన్‌తో.. అటు కాపు పెద్దలుగా చెలామణి అవుతున్నకొందరితో తలపడుతూనే, సొంత 'ఇంటి'ని బ్రహ్మాండంగా చక్కదిద్దుకున్నారు. నిజానికి, ఎన్నిక ఏదైనా ఎవరు గెలవాలో... ఎవరు ఓడాలో నిర్ణయించేది జనసేన పార్టీనే అని ఎప్పుడో పవన్ ప్రకటించాడు. జనసేనను ఏర్పాటుచేసి టీడీపీ, బీజేపీతో కలిసి 2014లో తొలి ఎన్నికలకు సిద్ధమయ్యారు. ఆ ఎన్నికల్లో పవన్ పోటీచేయలేదు. కూటమి అభ్యర్థుల తరఫున ప్రచారం చేశారు. ఆయన చొరవతో ఏర్పడిన కూటమి ఆ ఎన్నికల్లో ఘన విజయం సాధించి అధికారం అందుకుంది. 2019లో కూటమిలోని మూడు పార్టీలూ వేర్వేరుగా పోటీ చేశాయి. అప్పట్లో పవన్ ఒంటరి పోరుకు మొగ్గు చూపారు. ఆ ఎన్నికల్లో వైసీపీ విజయం సాధించింది. ఇప్పుడు కూడా ఆయనే రాష్ట్ర రాజకీయాల్లో కీలకంగా మారారు.



**పొత్తులో "కీ" రోల్...**

టీడీపీ, జనసేన, బీజేపీ పొత్తులో పవన్‌దే కీ రోల్. అసలు మూడు పార్టీల మధ్య పొత్తు ఉంటుందా అన్న అనుమానాలు తొలుత వ్యక్తం అయ్యాయి. ఇటు చంద్రబాబు, అటు బీజేపీ పెద్దలు తొలుత పొత్తులకు సిద్ధం కాలేదు. కానీ జనసేనాని మాత్రం పొత్తులో అన్నీ తానై వ్యవహరించారు. బీజేపీ పెద్దలను ఒప్పించడానికి ఆష్టకష్టాలు పడ్డారు. పొత్తుల కోసం బీజేపీ పెద్దలతో చీవాట్లు తిన్నానని ఆయనే ఒక సందర్భంలో చెప్పారు. చివరికి కమలం పెద్దలను పొత్తులకు ఒప్పించడంలో సఫలం అయ్యారు. ఇటు చంద్రబాబుతో కూడా ఎప్పటికప్పుడు చర్చిస్తూ కూటమి కట్టేలా చేశారు. ఈ క్రమంలో తన పార్టీ పోటీచేసే స్థానాలను తగ్గించుకోవాల్సి వచ్చినా, ఆయన సంతోషంగా సమ్మతించారు. తొలుత టీడీపీ, జనసేన మధ్య పొత్తు కుదిరింది. ఆ తర్వాత బీజేపీని పవన్ అందులో భాగస్వామిని చేశారు. దీనికోసం టీడీపీ తనకు ఇచ్చిన 24 సీట్లలో మూడింటిని బీజేపీ కోసం ఆయన త్యాగం చేశారు. జగన్ ఓడించడమే లక్ష్యమని ఇలా చేతల్లో ఆయన చేసి చూపించారు. .

# అధికారం నుంచి అధ:పాతాళానికి

-మొదటి పేజీ తరువాయి

అయినా సరే జగన్‌కు రాష్ట్ర ప్రజలు ఒక అవకాశం ఇచ్చారు. అవినీతిపరుడని తెలిసినా పీఠమెక్కించారు. అయితే, ప్రజాధనంతో టీడీపీ హయాంలో అమరావతిలో నిర్మితమైన ప్రజావేదిక కూల్చివేతతో జగన్ తన పాలన ప్రారంభించారు. ఆ తర్వాత అంతా విధ్వంసమే అజెండాగా ఆయన పాలన ప్రజాకంతకంగా సాగింది.



**కరోనాతో రాజకీయ క్రీడ**

కరోనా ప్రపంచాన్ని ఒకవైపు చుట్టేస్తుంటే, ఏపీని జగన్ అరాచకాలు మరోవైపు అల్లుకుపోయాయి. ఒకవైపు భయంకరమైన కరోనాతో ప్రజల ప్రాణాలు పోతున్నా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని పట్టుబట్టారు. అది సాధ్యం కాదన్నందుకు నాటి ఎన్నికల అధికారి నిమ్మగడ్డ రమేశ్‌ను ఇంటికి పంపించాలని కుయుక్తులు పన్నారు. చివరకు దౌర్జన్యాలు, దాదాగిరితో స్థానికసంస్థలను ఏకగ్రీవం చేసుకున్నారు. జగన్ ఒంటెత్తుపోకడలు, నియంత చర్యలను వ్యతిరేకిస్తూ ప్రజలు రోడ్లమీదకు వచ్చారు. తిరగబడ్డ జనంపై క్కుపాదం మోపారు. దీనికోసం పోలీసు వ్యవస్థను జేబు సంస్థగా వాడుకున్నారు.

**న్యాయమూర్తులపైనా దాడులు..**

ప్రభుత్వ తప్పులను ప్రశ్నించిన, తప్పుపట్టిన కోర్టులు, న్యాయమూర్తులను వ్యక్తిగ తంగా టార్గెట్ చేశారు. సోషల్ మీడియా వేదికగా న్యాయమూర్తులను దూషించారు. జగన్ దావోస్, లండన్ పర్యటనలకు వెళ్తే, జడ్జీలను దూషించిన కేసుల్లో నిందితులు అక్కడ ప్రత్యక్షమవ్వడం, జగన్ అండ్‌కోతో ఫొటోలు దిగడం, సీఐబీకి సవాల్ విసరడం ఓ అలవాటుగా మారిపోయాయి. చివరకు సీబీఐతో విచారణ చేయించినా దోషులు దర్జాగా తిరుగుతున్నారు. మరోవైపు లోకేశ్ పాదయాత్రను అడ్డుకునేందుకు, ప్రజలు ఆయనను కలవకుండా చేసేందుకు రోడ్లపై ఆంక్షలు విధిస్తూ బ్రిటీషు చట్టాలను అమలు చేయాలనుకున్నారు. జీవో-1ని తీసుకొచ్చి ప్రజల పోరాట హక్కును అణచాలనుకున్నారు. కానీ, చివరకు న్యాయమే గెలిచింది. జీవో రద్దైంది.

**పాస్ పుస్తకాలపై జగన్ వంశవృక్షం..**

దేశంలో ఎప్పుడో 1927లో బ్రిటీషు పాలకులు భూముల సర్వే చేపట్టారు. ఆ సర్వేనే నేటికి ప్రామాణికంగా ఉంటోంది. ఆ తర్వాత తానే 100 ఏళ్ల తర్వాత భూముల సర్వే చేపడతానని జగన్ చెప్పారు. తన తండ్రి, తాత పేరు కలిసొచ్చేలా వైఎసఆర్, జగనన్న శాశ్వత భూ హక్కు పేరిట 2020లో సర్వే మొదలుపెట్టారు. కానీ జగన్ ఆ పని సరిగ్గా చేయలేకపోయారు. పాస్‌పుస్తకాలు ఇచ్చాక తమ భూ ముల విస్తీర్ణంలో, కొ లతల్లో తేడాలు వచ్చాయని రైతులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ఇవే పాస్‌పుస్తకాలపై జగన్ తండ్రి, ఆయన తాత రాజారెడ్డి పేర్లు కలిసొచ్చేలా వైఎసఆర్ అని, ఆ తర్వాత తన పేరును ముద్రించారు. వీటిని రైతులు తిరస్కరించారు. ప్రభుత్వ వేదికమీదే చింపేశారు.

**చట్టాలనే మార్చేశారు..**

సర్వేపేరిట చట్టాలను మార్చి చారిత్రక తప్పిదాలు చేశారు. సర్వే, సరిహద్దుల చట్టాలను ఇష్టారీతన మార్చేశారు. రైతులకు శాశ్వత భూహక్కు కల్పించే పేరిట టైటిల్ చట్టం తీసుకొచ్చారు. ఆ చట్టం అనేక కేంద్ర చట్టాలను ధిక్కరించేలా ఉంది. భూ వివాదాలు వస్తే రైతులు సివిల్ కోర్టులకు వెళ్లకుండా రైతు వ్యతిరేక క్లాజులను చేర్చారు. పక్కా పట్టా భూమిపై కూడా వివాదాలు రాజేసేలా చట్టం అవకాశం కల్పిస్తోంది. వివాదాలు వచ్చిన భూములను డిస్పూట్ రిజిస్టర్‌లో నమోదు చేసి టైటిల్ ఖరారు చే యని పరిస్థితిని తీసుకొచ్చారు. ఈ పరిణామాలకు తోడు శాశ్వత భూహక్కు కింద ఇచ్చే పాసు పుస్తకాల నిండా జగన్ బొమ్మలే వేశారు. ఇవన్నీ రైతులకు కంటగింపుగా మారాయి. ఎవరో అనామక వ్యక్తి వచ్చి రైతు భూమిపై వివాదం రాజేస్తే దాన్ని డిస్ఫూట్‌లో పెట్టే ఈ చట్టం వద్దని యావత్ రాష్ట్రం నినదించింది. రైతాంగం, రాజకీయ పార్టీలు ముక్తకంఠంతో ఈ చట్టాన్ని వ్యతిరేకించాయి. జగన్‌కు మరో అవకాశం ఇస్తే జీవితాలే తారుమారు అవుతాయన్న భయంతో ఆయనను ఇంటికి సాగనంపారు.

# రుషికొండపై టీడీపీ జెండా రెపరెపలు

విశాఖపట్నం

రుషికొండకు బోడిగుండు కొట్టించి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అత్యంత విలాసవంతంగా నిర్మించుకున్న పర్యాటక శాఖ భవనం(సీఎం క్యాంపు కార్యాలయం)పై తెలుగుదేశం పార్టీ జెండా రెపరెపలాడింది. మంగళవారం మధ్యాహ్నానికే టీడీపీ ఘన విజయం ఖాయమని తేలడంతో ఆ పార్టీ కార్యకర్తలు కొందరు రుషికొండకు చేరుకున్నారు. పర్యాటక భవనం పైకెక్కి తెలుగుదేశం జెండాను ఎగురేశారు. మూడేళ్లుగా ఆ భవనం పరిసరాల్లోకి ఎవరూ రాకుండా పోలీసులు బందోబస్తు నిర్వహిస్తున్నారు. అక్కడ పరిశీలనకు వచ్చిన చంద్రబాబు, లోకేశ్, పవన్ కల్యాణ్‌లను సైతం అనుమతి లేదంటూ అడ్డుకున్నారు. దీన్ని తట్టుకోలేకపోయిన టీడీపీ కార్యకర్తలు వైసీపీ ఘోర పరాజయం స్పష్టమవగానే ధైర్యంగా అక్కడికి వెళ్లి జెండా ఎగురవేశారు. అనంతరంపోలీసులు వచ్చి వారిని అక్కడి నుంచి పంపించేశారు.





# జనసేన.. 100% స్ట్రైక్ రేట్!

అమరావతి

గత ఎన్నికల్లో 137 స్థానాల్లో పోటీచేసి ఒకే ఒక్క ఎమ్మెల్యే సీటు మాత్రమే గెలిచిన పార్టీ.. ఆ పార్టీ అధినేత పోటీ చేసిన రెండు సీట్లలో ఓటమి పాలయ్యారు. పార్టీ పెట్టి పదేళ్లు అవుతున్నా అసెంబ్లీలో ప్రాతినిధ్యం లేదు. పార్లమెంట్ ఊసే లేదు. మళ్లీ జీరో నుంచి ప్రారంభించాలి. అయినా జనసేన అధినేత పవన్ కల్యాణ్ వెనక్కి తగ్గలేదు. మొక్కవోని దీక్షతో ముందడుగు వేశారు. తక్కువ సీట్లతో ఎన్నికల బరిలోకి దిగారు. జగన్‌ను ఓడించాలన్న భారీ లక్ష్యాన్ని పెట్టుకున్నారు. తనకున్న ప్రజాబలంపైనే నమ్మ కం పెట్టుకున్నారు. వైసీపీని గద్దె దించడానికి భారీ యుద్ధం చేశారు. కూటమి కోసం తన సీట్లను త్యాగం చేశారు. చివరకు జనసేన పోటీచేసిన 21 స్థానాలనూ గెలిపించుకున్నారు. ముందే చెప్పినట్లు వైసీపీని చిత్తుగా ఓడించారు. ఇప్పుడు జనసేన అసెంబ్లీలో రెండో అతిపెద్ద పార్టీగా అవతరించింది. ఎన్నికల ముందు 98శాతం స్ట్రైక్ రేట్ చూపించాలని పార్టీ నాయకులను పవన్ ఆదేశించారు. కానీ ప్రజలు మాత్రం జనసేన అభ్యర్థులకు 100 శాతం స్ట్రైక్ రేట్ ఇచ్చారు. పిఠాపురం నుంచి రైల్వేకోడూరు వరకూ ప్రతి అభ్యర్థి మంచి మెజారిటీతో విజయం సాధించారు. జనసేన 18స్థానాల్లో గెలుస్తుందని ఆ పార్టీ నాయకులే చెప్పుకున్నారు. వారు కూడా ఊహించని స్థాయిలో పోటీచేసిన అన్నిచోట్లా ఆ పార్టీ గెలుపొందింది. పిఠాపురంలో దాదాపు 69వేల మెజారిటీతో పవన్ గెలిచారు. తిరుపతిలో స్థానికేతరుడైనా దాదాపు 50వేల మెజారిటీతో గెలిచారు. 2009లో చిరంజీవి ప్రజారాజ్యం పార్టీ స్థాపించినప్పుడు కాంగ్రెస్ నేతలు ఆయన్ను టార్గెట్ చేసి వ్యక్తిగత విమర్శలు చేశారు. అయితే ఎన్నికలకు ముందు వైఎస్ రాజశేఖరరెడ్డి విజ్ఞతతో ఆలోచించి, చిరంజీవిపై విమర్శల జోరు తగ్గించారు. కానీ జగన్ మాత్రం అహంకారంతో పవన్‌పై లేనిపోని నిందలు వేస్తూ, అనరాని మాటలన్నారు. సోషల్ మీడియాలో బండబూతులు తిట్టించారు.

**చంద్రబాబుకు చిరంజీవి శుభాకాంక్షలు**

అరుదైన విజయాన్ని అందుకున్న టీడీపీ అధినేత చంద్రబాబుకు చిరంజీవి శు భాకాంక్షలు తెలిపారు. 'ఈ మహత్తర విజయం, మీ మీద ప్రజలకు ఉన్న నమ్మకానికి, మీ నాయకత్వ పటిమకు, రాష్ట్రానికి గత వైభవం తిరిగి తేగలిగిన మీ దక్షతకు నిదర్శనం. మీ మీద, పవన్ కల్యాణ్, మోదీ మీద ప్రజలు కనబరచిన విశ్వాసాన్ని నిలబెట్టుకుని, రాజధాని లేని, గాయపడిన రాష్ట్రాన్ని తిరిగి గాడిన పెట్టి నంబర్ వన్‌గా తీర్చిదిద్దుతారని ఆశిస్తున్నాం'అని చిరంజీవి అన్నారు.

# ఆత్మ విమర్శ చేసుకుంటాం

అమరావతి

ఈ ఎన్నికల ఫలితాలు తనకు ఆశ్చర్యం కలిగించాయని వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. 'ఆత్మ విమర్శ చేసుకుంటాం. తప్పులు దిద్దుకుంటాం' అని కాకుండా... పథకాల కింద డబ్బులు పంచిపెట్టినా తమను గెలిపించలేదంటూ పరోక్షంగా ప్రజలను నిందించారు. 'ఎవరో మోసం చేశారని చెప్పవచ్చు. కానీ, ఆధారాలు లేవు' అని వ్యాఖ్యానించారు. మంగళవారం ఆయన తాడేపల్లి ప్యాలెస్‌లో ఎంపిక చేసిన కొందరు మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. వివరాలు జగన్ మాటల్లోనే...

"ఫలితాలు, పరిస్థితులు చూస్తే నిజంగా ఆశ్చర్యం వేస్తోంది. ఇలా జరుగుతుందని ఊహించలేదు. అమ్మఒడితో 53 లక్షల మంది తల్లులకు మంచి చేశాం. మరి ఆ అక్క చెల్లెమ్మల ఓట్లు ఏమయ్యాయో తెలియదు. 66 లక్షల మంది అవ్వాతాతలకు, వితంతువులు, వికలాంగులకు ఇంటికే పింఛను పంపించాం. ఆ అవ్వాతాతలు చూపిన అప్యాయత ఏమైందో తెలియడం లేదు. దాదాపుగా 1.05 లక్షల మంది పొదుపు సంఘాల అక్క చెల్లెమ్మలకు మంచి చేశాం. సున్నా వడ్డీ ఇచ్చాం. చేయూత ఇచ్చాం. మరి... చేయూతనందుకున్న 26 లక్షల మంది అక్క చెల్లెమ్మల అప్యాయత ఏమైందో తెలియదు. పిల్లల చదువుల కోసం పూర్తి ఫీజులు ఇచ్చాం. చదువుల్లో ఎప్పుడూ చూడని మార్పులు తెచ్చాం. 12 లక్షల మందికి ఏటా మంచి చేశాం. దాదాపుగా 54 లక్షల మందికి పెట్టుబడి సహాయం మా ప్రభుత్వం వచ్చాకే అందించాం. రైతు భరోసా, ఇన్‌పుట్ సబ్సిడీ, ఉచిత ఇన్సూరెన్స్, పగటి పూట తొమ్మిది గంటలు ఉచిత విద్యుత్తు ఇచ్చాం. మరి ఆ అరకోటి మంది రైతన్నల ప్రేమ ఏమైందో తెలియదు. వాహన మిత్ర, నేతన్న నేస్తం, మత్స్యకార భరోసా, 'తోడు', చేదోడు... ఇలా కోట్ల మందికి మంచి చేశాం. మేనిఫెస్టోను బైబిల్, ఖురాన్, భగవద్గీత అని భావిస్తూ ఏకంగా 99 శాతం వాగ్దానాలు అమలు చేసిన నిబద్ధత గల ప్రభుత్వంగా పని చేశాం. పిల్లలకు ఇంగ్లీషు మీడియం తెచ్చాం. గ్రామ స్థాయిలోనే సచివాలయ వ్యవస్థ, వలంటీర్ల వ్యవస్థ తెచ్చి, ప్రతి ఇంటికీ సేవలు అందించే కార్యక్రమం చేశాం. ఇన్ని కోట్ల మందికి మంచి చేసినా... ఆ అభిమానం ఏమైందో, ఆ ఆప్యాయత ఏమైందో తెలియదు. ఎవరో మోసం చేశారు, ఎవరో అన్యాయం చేశారని అనొచ్చు కానీ, ఆధారాలు లేవు. ఏం జరిగిందో దేవుడికి తెలుసు. ఇక చేయగలిగింది ఏమీ లేదు. ప్రజల తీర్పును తీసుకుంటాం. వాళ్లది పెద్ద పెద్ద వాళ్ల కూటమి. ఢిల్లీని సైతం శాసించే పరిస్థితి ఉన్న కూటమి. గొప్ప విజయం సాధించిన బీజేపీ, చంద్రబాబు, పవన్‌కు అభినందనలు. ప్రతి నాయకుడికి, కార్యకర్తకు, ప్రతి వలంటీరుకు కృతజ్ఞతలు. ఎంత చేసినా ఇంకా 40శాతం ఓటు బ్యాంకు మాత్రం తగ్గించలేకపోయారు. మళ్లీ ఇక్కడి నుంచి గుండె ధైర్యంతో లేస్తాం. ఈ ఐదేళ్లు మినహా రాజకీయ జీవితమంతా ప్రతిపక్షంలోనే గడిపాను. పోరాటాలు చేశాను. ఎవరూ అనుభవించని కష్టాలు అనుభవించాను. అంతకంటే మించి కష్టాలు పెట్టినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నాం. ఎదుర్కొంటాం!"

# టీడీపీ కూటమి సూపర్ హిట్



రెడ్డి లేదు.. కమ్మ లేదు.. కాపు లేదు.. ఎస్సీ ఎస్టీలని కాదు! అందరిదీ ఒకే మాట.. బైబై జగన్! 'ఒక్క చాన్స్' అంటూ వచ్చి విధ్వంస పాలన అందించిన జగన్‌ను ఒక్క చాన్స్‌కే పరిమితం చేశారు! 'బటన్ల పాలన'కు స్వస్తి పలికారు! కనీసం ప్రతిపక్ష పాత్ర కూడా ఇవ్వలేదు! 'అసలు మీ పార్టీ అభ్యర్థులే వద్దు బాబోయ్' అని ఛీత్కరించినట్లు తీర్పిచ్చారు. జగన్ పాలనపై వ్యతిరేకత పెల్లుబకడం, మళ్లీ చంద్రబాబు కావాలని కోరుకోవడంతో టీడీపీ కూటమి అద్వితీయ విజయాన్ని సొంతం చేసుకుంది! పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మినహా మంత్రులంతా మటాష్! నోటి దూల బూతుల నేతలకు దూల తీరింది. జన చేతన ముందు సోషల్ మీడియా మాయలు, 'బటన్ నొక్కుడు' మోసాలు పని చేయని స్పష్టమైంది. 'నువ్వు మంచి చేయలేదు జగన్! నీకు ఓటు వెయ్యలేం' అని జగన్‌కు ఓటమి రుచి ఘాటుగా చూపించారు. ఇది జన విజయం! ఘన విజయం! నవ్యాంధ్ర భవిష్యత్తుకు ఊపిరిలూదిరిన విజయం! అంతా... దేవుడు రాసిన స్క్రిప్టు ప్రకారమే!

# మూడోసారి నమో

న్యూఢిల్లీ

సార్వత్రిక ఎన్నికల్లో నరేంద్ర మోదీ ఏకచ్ఛత్రాధిపత్యానికి తెరపడింది! పార్లమెంటు ఎన్నికల్లో దేశవ్యాప్తంగా ఓటర్లు ఎన్డీయేకు పట్టం కట్టారు! ఇది 'మోదీ గ్యారెంటీ' అని పదే పదే హామీ ఇచ్చినా.. బీజేపీని మాత్రం మేజిక్ మార్కును దాటనివ్వలేదు! ఫలితంగా.. ఈసారి కేంద్రంలో సంకీర్ణ సర్కారు ఏర్పాటుకానుంది! సంపూర్ణ ఆధిపత్యం పోయి.. మిత్రులపై ఆధారపడి మాత్రమే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాల్సిన అనివార్య పరిస్థితి బీజేపీకి ఎదురైంది! అదే సమయంలో, ఇండి కూటమి అనూహ్యంగా పుంజుకుంది! కానీ, మేజిక్ మార్కును చేరుకోలేకపోయింది. కేంద్రంలో 18వ లోక్‌సభ కొలువుదీరడానికి ఏడు దశల్లో దేశవ్యాప్తంగా ఎన్నికలు జరిగిన సంగతి తెలిసిందే. వాటి ఫలితాలు మంగళవారం వెలువడ్డాయి. వీటిలో 241 సీట్లను సాధించిన బీజేపీ అతి పెద్ద పార్టీగా నిలిచింది. ఆ పార్టీ నేతృత్వంలోని ఎన్డీయే 293 స్థానాల్లో ఘన విజయం సాధించింది. కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలంటే 272 సీట్లు అవసరం. అంటే, అత్తెసరు మెజారిటీతో ఎన్డీయే మేజిక్ మార్కును దాటినట్లే! అదే సమయంలో గత ఎన్నికల్లో కేవలం 44 సీట్లకే పరిమితమైన కాంగ్రెస్ ఈసారి 99 సీట్లు సాధించింది! ఆ పార్టీ నేతృత్వంలోని ఇండి కూటమి కూడా గతం కంటే భారీగా బలపడింది. ఈసారి ఎన్నికల్లో 233 స్థానాల్లో ఘన విజయం సాధించింది.

**కింగ్ మేకర్లుగా చంద్రబాబు, నితీశ్**

గత రెండు సార్వత్రిక ఎన్నికల్లో సొంతంగానే మేజిక్ మార్కు దాటిన బీజేపీ ఈసారి 'టార్గెట్ 370' అంటూ బరిలోకి దిగింది! ఎన్డీయే కూటమిగా 400కుపైగా సీట్లను సాధించాలని లక్ష్యం పెట్టుకుంది. కానీ, తుది ఫలితాల్లో అత్తెసరు మెజారిటీతోనే ఎన్డీయే మేజిక్ మార్కును దాటింది. ఎన్డీయే మిత్రపక్షాల్లో టీడీపీ-జనసేన సాధించిన 18 స్థానాలుబీ జేడీయూకు వచ్చిన 12 సీట్లు కీలకంగా మారాయి. ఆయా పార్టీలకు చెందిన 30 మంది ఎంపీలు మద్దతు ఇస్తేనే కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటయ్యేందుకు మార్గం సుగమం అవుతుంది. అదే సమయంలో, ఇండి కూటమికి కూడా మేజిక్ మార్కు చేరడానికి దాదాపు 40 సీట్లు తగ్గాయి. ఈ నేపథ్యంలోనే, రాజకీయ గండరగండడు శరద్ పవార్ రంగంలోకి దిగినట్లు ప్రచారం జరిగింది. ఆయన అటు నితీశ్ కుమార్‌తోనూ ఇటు చంద్రబాబుతోనూ మాట్లాడినట్లు వార్తలు వచ్చాయి. ఈ సందర్భంగా ఏపీకి ప్రత్యేక హోదా ఇస్తామని కూడా ఇండియా కూటమి నేతలు ప్రతిపాదించినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలోనే, ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షా చంద్రబాబుకు స్వయంగా ఫోన్ చేసి ఏపీలో ఎన్డీయే కూటమి ఘన విజయంపై అభినందించారు. ఎన్డీయే కన్వీనర్‌గా మళ్లీ బాధ్యతలు చేపట్టాలని చంద్రబాబును అమిత్ షా కోరినట్లు సమాచారం. తాజా పరిణామాల నేపథ్యంలోనే ఎన్డీయే కూటమి బుధవారం ఢిల్లీలో సమావేశం కానుంది. దీనికి చంద్రబాబు సహా కూటమి నేతలు హాజరు కానున్నారు. ఈ సమావేశం తర్వాత కూటమి భవిష్యత్తు, ప్రధాన మంత్రి ఎవరనే అంశాలపై పూర్తిస్థాయిలో స్పష్టత రానుంది. మరోవైపు, ఇండి కూటమి కూడా తన ప్రయత్నాలు తాను చేస్తూనే.. బుధవారం దేశ రాజధానిలో విస్తృతంగా సమావేశాలు



జరపనుంది.

**యూపీ, మహారాష్ట్రల్లో చావుదెబ్బ**

మేజిక్ మార్కుకు దాదాపు 40 సీట్ల దూరంలో నిలిచిపోయిన బీజేపీకి ఆ పార్టీకి కంచుకోటగా నిలిచిన ఉత్తరప్రదేశ్, మహారాష్ట్రల్లో గట్టి ఎదురు దెబ్బ తగిలింది. శతాబ్దాల కలను సాకారం చేస్తూ రామ మందిరాన్ని నిర్మించినా యూపీ ఓటర్లు బీజేపీకి పట్టం కట్టలేదు. చివరికి, అయోధ్య రామమందిరం కొలువైన ఫైజాబాద్ నియోజకవర్గంలోనూ బీజేపీ ఓటమి పాలైంది. ఇంకా చెప్పాలంటే, ఫలితాలు వెలువడడం మొదలైన తొలి రౌండ్లలో వారాణసీలో ప్రధాని మోదీ దాదాపు ఆరు వేల ఓట్ల వెనుకంజలో ఉన్నారు. చివరికి, ఆయన లక్షన్నర ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. కానీ, గత ఎన్నికలో పోలిస్తే ఇక్కడ ఆయన మెజారిటీ దాదాపు మూడు లక్షల ఓట్లు తగ్గిపోవడం విశేషం.

అంతేనా.. 2014, 2019 ఎన్నికల్లో వరుసగా 71, 62 సీట్లు సాధించిన బీజేపీ ఈసారి కేవలం 33 సీట్లకే పరిమితమైంది. ఇక్కడ మతం కంటే కులానిదే పైచేయి అయింది. యూపీలో కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీ జట్టుకట్టడం.. గతంలో టికెట్ల కేటాయింపులో యాదవులకే పెద్దపీట వేసిన అఖిలేశ్ ఈసారి యాదవేతరులకు ఎక్కువ సీట్లు ఇవ్వడం.. మాయావతి ప్రభ మసకబారి దళితుల ఓట్లు కాంగ్రెసకు బదిలీ కావడంతో ఇక్కడ ఇండియా కూటమి అనూహ్య విజయాన్ని సొంతం చేసుకుంది. ఏకంగా 43 స్థానాల్లో ఘన విజయం సాధించింది. ఒక్క యూపీలోనే బీజేపీకి దాదాపు 30 సీట్లు తగ్గిపోయాయి. ఇక, అధికారం కోసం మహారాష్ట్రలో పార్టీలను చిన్నభిన్నం చేయడంతో అక్కడి ఓటర్లు బీజేపీపై విముఖత చూపారు. అందుకే, గత ఎన్నికల్లో మహారాష్ట్రలో ఎన్డీయేకు 41 సీట్లు రాగా.. ఇప్పుడు కేవలం 20 స్థానాలే దక్కాయి. అప్పట్లో 23 సీట్లను గెలుచుకున్న బీజేపీని ఈసారి పది స్థానాలకు పరిమితం చేశారు. ఇక్కడ బీజేపీకి మరో 13 సీట్లు తగ్గాయి.

ఇక, పశ్చిమ బెంగాల్లో కూడా బీజేపీకి ఎదురు దెబ్బ తగిలింది. గత ఎన్నికల్లో ఇక్కడ 19 సీట్లను గెలుచుకున్న బీజేపీ ఈసారి 10 స్థానాలకే పరిమితమైంది.

రాజస్థాన్‌లో గత ఎన్నికల్లో 25 సీట్లలో విజయం సాధించిన బీజేపీ ఈసారి 14 స్థానాల్లోనే గెలిచింది. గతంతో పోలిస్తే కర్ణాటకలో ఏడుబీ హరియాణాలో ఐదు సీట్లు తగ్గాయి. వెరసి, కీలకమైన ఐదారు రాష్ట్రాల్లోనే దాదాపు 70 సీట్లను బీజేపీ కోల్పోయింది. మొత్తంగా గత ఎన్నికల్లో సొంతంగా 303 సీట్లు గెలుచుకున్న బీజేపీకి ఈసారి 65 స్థానాలు తగ్గిపోవడం గమనార్హం! గతానికి భిన్నంగా బీజేపీ ఈసారి దాదాపు వంద సీట్లలో సిటింగ్ ఎంపీలను మార్చింది. ఇతర పార్టీల నుంచి చేర్చుకుని మరీ టికెట్లు ఇచ్చింది. పార్లమెంటు ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా నాలుగు రాష్ట్రాల్లో సీఎంలనూ మార్చింది. అయినా, మేజిక్ మార్కును చేరుకోవడంలో విఫలమైంది. ఇండియా కూటమి గతంతో పోలిస్తే బలంగా పుంజుకోవడానికి ఈ ఐదారు రాష్ట్రాలతోపాటు తమిళనాడు కారణం.

**ఎన్డీయేని ఆదుకున్న ఏపీ, ఎంపీ, బిహార్**

ఎన్డీయే కూటమిని ఆంధ్రప్రదేశ్, బిహార్ ఆదుకున్నాయి. ఏపీలో కూటమి అభ్యర్థులు 18 స్థానాల్లో విజయం సాధిస్తే.. బిహార్లో బీజేపీతో కలిపి కూటమి 24 స్థానాల్లో గెలిచింది. ఈ రెండు రాష్ట్రాలే ఎన్డీయే కూటమి ఆధిక్యంలోకి రావడానికి కారణమైంది. ఇక, మధ్యప్రదేశ్, ఢిల్లీల్లో బీజేపీ క్లీన్ స్వీప్ చేయగా.. ఒడిసా, గుజరాత్, ఛత్తీసగఢ్, ఉత్తరాఖండ్, అసోం, జార?ండ్, హిమాచల్ ప్రదేశ్, త్రిపురల్లో బీజేపీ తన పట్టును నిలబెట్టుకుంది. తెలంగాణలో గతంతో పోలిస్తే రెట్టింపు సీట్లను సాధించింది.

ఈసారి దక్షిణాదిపై ప్రత్యేకంగా కన్నేసిన బీజేపీ తమిళనాడులో సిటింగ్ సీటును కోల్పోయినా.. కమ్యూనిస్టుల కంచుకోట కేరళలో కాలుమోపింది. ఇక్కడి త్రిసూర్‌లో సినీ నటుడు సురేశ్ గోపీ బీజేపీ నుంచి పోటీ చేసి విజయం సాధించారు. అదే సమయంలో, కూటమి భాగస్వామిగా పోటీ చేసి ఏపీలో మూడు సీట్లు గెలిచినా.. కర్ణాటకలో ఎనిమిది స్థానాలను కోల్పోయింది. ఇక, ఈ ఎన్నికలకు సంబంధించి బీజేపీ పూర్తిస్థాయిలో ఆనందపడే సందర్భం ఒడిసాలో అధికారంలోకి రావడం.. అక్కడ ఎంపీ సీట్లలోనూ మెజారిటీ సాధించడమే!

# కూటమి అదుర్స్!

అమరావతి

రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కూటమి ప్రయోగం అద్భుత ఫలితాన్ని ఇచ్చింది. కూటమిగా ప్రజల ముందుకు వచ్చిన తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీలు....కనీవినీ ఎరుగని చరిత్రాత్మక విజయాన్ని నమోదు చేశాయి. జగన్ వ్యతిరేక సునామీలో కూటమి అభ్యర్థులకు విపరీత మెజారిటీలు వచ్చాయి. పోయిన ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ....వేటికవి విడివిడిగా పోటీచేశాయి. వైసీపీ అప్పట్లో ఘన విజయం సాధించడానికి ఇది కూడా దోహదపడింది. ఈసారి ప్రధాన పార్టీ టీడీపీ....ముందు నుంచీ జాగ్రత్తగా ఉంది. పోయిన ఎన్నికల్లో ఓటమి చవిచూసిన నాటి నుంచి జనసేన, బీజేపీ పార్టీలతో మైత్రి కోసం సంకేతాలు పంపుతూనే



వచ్చింది. పట్టభద్ర ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ ఘన విజయం సాధించింది. జగన్ వ్యతిరేక వాతావరణం నెలకొంటోందని ఈ ఎన్నికల ఫలితాలు ముందే సూచించాయి. అయినా టీడీపీ నాయకత్వం ప్రత్యర్థి పక్షానికి ఏ చిన్న అవకాశమూ ఇవ్వకూడదన్న అభిప్రాయంతో పొత్తులకే మొగ్గు చూపింది. చంద్రబాబు

అరెస్టు సమయంలో జైలుకు వెళ్లి పవన్ కల్యాణ్ సంఘీభావం తెలిపారు. తమ రెండు పార్టీల మధ్య పొత్తు ఉంటుందని అక్కడే ఆయన ప్రకటించారు. పొత్తుల విషయంలో పవన్ సర్దుబాటుధోరణితో వ్యవహరించారు. మొదట 24 సీట్లు తీసుకొన్నారు. తర్వాత బీజేపీకి సర్దుబాటు చేసుకోవడానికి మూడు

తగ్గించుకొని 21 సీట్లలో పోటీచేశారు. కూటమి పార్టీల మధ్య ఓట్ల బదిలీ సాఫీగా జరుగుతుందా అన్న అంశంపై రాజకీయ వర్గాల్లో చాలా చర్చ జరిగింది. కానీ జగన్ ప్రభుత్వంపై వ్యతిరేకత బలంగా ఉండటంతో ఏ పార్టీ... అభ్యర్థి ఎవరన్నది జనం పట్టించుకోకుండా ఓట్లు గుద్దేశారు.

# ఓట్లూ కూటమికే!

**55% పైగా ఓట్లు రాబట్టే చాన్స్**

**టీడీపీకి ఒంటరిగా 45.60% ఓట్లు**

**వైసీపీ 39.37 శాతానికే పరిమితం**



అమరావతి

రాష్ట్ర ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి సీట్లనే కాదు.. ఓట్లనూ భారీగా రాబట్టింది. మొత్తం పోలైన ఓట్లలో సగానికిపైగా కూటమి పార్టీలకే పడ్డాయి. 55 శాతంపైగా ఓట్లను ఈ మూడు పార్టీలు దక్కించుకునే అవకాశం ఉంది. 175 అసెంబ్లీ నియోజకవర్గాల్లో మొత్తం 3,33,40,560 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. వీటిలో కడపటి వార్తలు అందేసరికి టీడీపీకి 1,53,84,576(45.60%), వైసీపీకి 1,32,84,134 (39.37%), బీజేపీకి 9,53,977(2.83%), కాంగ్రెసకి 5,80,584(1.72%), ఇతరులు 28,79,548(8.54%), నోటాకి 3,69,303 (1.09%) ఓట్లు పోలయ్యాయి. జనసేన పార్టీ ఓట్లను వెల్లడించాల్సి ఉంది. అంటే కడపటి వార్తలు అందేసరికే టీడీపీ కన్నా వైసీపీకి ఓట్ల శాతం భారీ తగ్గిపోయింది. జనసేన, బీజేపీ ఓట్ల శాతం కూడా కలిపితే కూటమి ఓట్లు 55 శాతానికి పైగానే ఉంటుందని అంచనా.

**పార్లమెంటులోనూ..**

25 పార్లమెంటు నియోజకవర్గాల్లో 3,33,40,787 ఓట్లు పోలయ్యాయి. వీటిలో టీడీపీకి 1,25,69,179(37.79%), వైసీపీకి 1,31,74,874(39.61%) ఓట్లు పోలయ్యాయి. బీఎస్పీకి 2,23,176(0.67%), నోటాకి 3,98,516(1.2%), కాంగ్రెసకి 8,86,165 (2.66%), సీపీఐ(ఎం)1,19,016(0.36%) ఓ ట్లు పోలయ్యాయి. బీజేపీకి 37,50,687 (11.28%), ఇతరులకు 21,06,282(6.33%), నోటాకు 3,98,777(1.2%) ఓట్లు వచ్చాయి.

**రికార్డుస్థాయి పోలింగ్**

రాష్ట్రంలో జరిగిన పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికల్లో 3,33,40,560 ఓట్లు పోలయ్యాయి. మొత్తం 81.86 శాతం పోలింగ్ నమోదైనట్టు ఎన్నికల సంఘం తెలిపింది. ఈవీఎంల ద్వారా 80.66 శాతం, పోస్టల్ బ్యాలెట్‌తో 1.2 శాతం పోలింగ్ నమోదైంది. గత ఎన్నికలతో పోలిస్తే 2.09 శాతం పోలింగ్ పెరిగింది. 2014లో 78.41 శాతం, 2019లో 79.77 శాతం పోలింగ్ నమోదైంది.

**పోస్టల్ బ్యాలెట్‌తో ఓటెత్తారు**

ఉద్యోగులు, సర్వీసు ఓటర్లు, వయో వృద్ధులు,దివ్యాంగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేశారు. పోస్టల్ బ్యాలెట్ ద్వారా 1.2 శాతం పోలింగ్ నమోదైంది. 92 నుంచి 93% మంది ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటేశారు. వీరిలో ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులు, అత్యసవర సర్వీసుల్లో ఉన్న ఉద్యోగులు 4,61,945 లక్షల మంది, 85 శాతం పైబడిన వృద్ధులు, దివ్యాంగులు 26,473మంది, సర్వీసు ఓటర్లు 26,721 మంది ఓటు వేశారు. మొత్తంగా 5,15,139 మంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

**2019 ఎన్నికల్లో ఇలా...**

2019లో జరిగిన ఎన్నికల్లో వైసీపీకి 49.95 శాతం ఓట్లు వచ్చాయి. 151 నియోజకవర్గాల్లో ఆ పార్టీ విజయం సాధించగా, టీడీపీ 23 నియోజకవర్గాల్లో, జనసేన ఒకచోట విజయం దక్కించుకున్నాయి. అప్పట్లో టీడీపీ, వైసీపీ మధ్య తేడా 10.7 శాతంగా నమోదైంది. జనసేనకు 17,36,811(5.53 ?శాతం) ఓట్లు పోలయ్యాయి. బీజేపీ 173 నియోజకవర్గాల్లో పోటీ చేయగా 2,64,437(0.84%) ఓట్లు పోలయ్యాయి. కాంగ్రెస్ పార్టీ 174 నియోజకవర్గాల్లో పోటీ చేయగా 3,68,909(1.17%) ఓట్లు దక్కాయి. మొత్తంగా వైసీపీ 49.15 శాతం ఓట్లు సాధించగా, టీడీపీ 39.59% ఓట్లు దక్కించుకుంది.

'తిరుపతి'లో క్రాస్ ఓటింగ్

**7 అసెంబ్లీ స్థానాల్లోనూ కూటమి విజయం**


**ఎంపీ సీటు మాత్రం వైసీపీ కైవసం**

తిరుపతి పార్లమెంటు నియోజకవర్గం ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్ జరిగింది. తిరుపతి పార్లమెంటు పరిధిలోని ఏడు అసెంబ్లీ స్థానాల్లోనూ టీడీపీ, జనసేన కూటమి అభ్యర్థులే గెలిచారు. సత్యవేడు మినహా మిగిలిన చోట్ల భారీ ఆధిక్యం సాధించారు. అయితే ఆశ్చర్యకరంగా ఎంపీ స్థానంలో మాత్రం వైసీపీ అభ్యర్థి మద్దిల గురుమూర్తి 14,569 ఓట్ల మెజార్టీతో గెలిచారు. కూటమి తరపున బీజేపీ అభ్యర్థిగా వరప్రసాద్ పోటీ చేశారు. ఆయన గట్టి పోటీ ఇచ్చినా స్వల్ప తేడాతో ఓటమిపాలయ్యారు. దీనికి క్రాస్ ఓటింగే కారణం.

## ఎన్టీఆర్ 'హెల్త్ వర్సిటీ'నే!


**భవనంపై వైఎస్ పేరు తొలగించిన టీడీపీ శ్రేణులు**

**తిరిగి ఎన్టీఆర్ పేరు ఏర్పాటు**




**గుణదల :** అధికార గర్వంతో ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరును డాక్టర్ వైఎసఆర్ హెల్త్ యూనివర్సిటీగా మార్చేసిన జగన్ సర్కారు ఎట్టకేలకు పతనమవడంతో ఆ వర్సిటీ ఎదుటే టీడీపీ శ్రేణులు సంబరాలు చేసుకున్నాయి. మంగళవారం సాయంత్రం టీడీపీ కార్యకర్తలు పెద్దఎత్తున విజయవాడలోని హెల్త్ యూనివర్సిటీ వద్దకు చేరుకున్నారు. వర్సిటీ ప్రధాన గేటు వద్ద వర్సిటీ బోర్డుపై ఉన్న వైఎసఆర్ పేరును తొలగించేశారు. అనంతరం వర్సిటీ భవనంపైకి ఎక్కి అక్కడ ఉన్న బోర్డుపైనా వైఎసఆర్ అక్షరాలు తొలగించి, ఎన్టీఆర్ అనే అక్షరాలను అమర్చారు. అన్న ఎన్టీఆర్ ఆశయాల సాధన కోసం ఎంతవరకైనా వెళతామంటూ నినాదాలు చేశారు

# బిజెపి విజయోత్సవ సంబరాలు..





భారతదేశానికి బిజెపి మోడీ గర్వకారణం.

మెదక్ నియోజకవర్గ ప్రజలకు బిజెపి పార్టీ కృతజ్ఞతలు..

రామాయంపేట మున్సిపాలిటీ కైవసం చేసుకుంటాం

పట్టణ బిజెపి నాయకులు

: పార్లమెంటరీ సార్వత్రిక ఎన్నికలతో భారతదేశంతో పాటు మెదక్ పార్లమెంట్ నియోజకవర్గం బిజెపి విజయంతో విజయ దుందుభి మోగించిందని బిజెపి రాష్ట్ర నాయకుడు సీనియర్ బిజెపి నాయకుడు వేముల సిద్ధరాములు అన్నారు.మెదక్ నియోజకవర్గంలో బిజెపి అభ్యర్థి రఘునందన్ రావు 34 వేల పైచిలుకు ఓట్లతో ఘనవిజయం సాధించిన సందర్భంగా రామాయంపేట అంబేద్కర్ విగ్రహం వద్ద బిజెపి కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున విజయ ఉత్సవ కార్యక్రమాలు చేపట్టారు.ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ...భారతదేశం మొత్తం గర్వించదగ్గ నాయకుడు నరేంద్ర మోడీ 412 నినాదంతో మూడోసారి ముచ్చటగా ప్రధానమంత్రి చేపట్టనున్నాడని,ఆయన రక్షణ వ్యవస్థను భారతీయులలో భారతదేశ విలువలను ముందుకు నడిపించిన ప్రపంచ నాయకుడిగా మన నాయకుడు కావడం గర్వకారణం అన్నారు.బిజెపి నాయకుడు భాను ప్రసాద్ మాట్లాడుతూ... ప్రజల్లో బిజెపి పార్టీ నిర్విరామంగా నెల రోజులపాటు ప్రచారం చేయడమే కాకుండా తమ అభ్యర్థి రఘునందన్ రావును గెలిపించిన ప్రజలకు మెదక్ నియోజకవర్గ ఓటర్లకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అంతేకాకుండా రానున్న మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి పార్టీ ఘనవిజయం సాధించి కైవసం చేసుకుంటుందని అన్నారు.అంతకుముందు బిజెపి నాయకులు కార్యకర్తలు శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నినాదాలు చేశారు.అనంతరం మెదక్ రోడ్ లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి టపాకాయలు కాసి విజయోత్సరాలు నిర్వహించారు.


# కొల్చారంలో బిజెపి విజయోత్సవ సంబరాలు..





: మెదక్ జిల్లా కొల్చారం మండలంలో బిజెపి విజయోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు. మెదక్ పార్లమెంట్ స్థానంలో బిజెపి అభ్యర్థి రఘునందన్ రావు గెలుపు,అటు కేంద్రంలో నరేంద్ర మోడీ మూడవసారి ప్రధానమంత్రిగా బాధ్యత చేపట్టనున్న తరుణంలో బిజెపి శ్రేణుల్లో నూతన ఉత్తేజం రేకెత్తింది.ఈ సందర్భంగా మంగళవారం సాయంత్రం మండల కేంద్రమైన కొల్చారం బస్టాండ్ వద్ద టపాసులు కాల్చి, స్వీట్లు పంచుకొని సంతోషం వ్యక్తం చేశారు.డీజే బాక్స్ లతో గ్రామ ప్రధాన వీధుల్లో తిరుగుతూ విజయోత్సవ సంబరాలు నిర్వహించారు.ఈ సందర్భంగా బిజెపి మండలాధ్యక్షుడు దయాకర్ గౌడ్,సీనియర్ నాయకులు సంగమేశ్వర్,యాదగిరిలు మాట్లాడుతూ...బిజెపి ఓట్లు వేసి గెలిపించిన యావత్ భారత ప్రజలకు,మెదక్ పార్లమెంట్ స్థానంలో రఘునందన్ ను గెలిపించిన మెదక్ ఓటర్లకు కృతజ్ఞతలు తెలియజేశారు.2014 ముందున్న భారతదేశం వేరు 2014 తర్వాత ఉన్న భారతదేశం వేరన్నారు.మోడీ అధికారంలోకి వచ్చాక దేశాన్ని పట్టి పీడిస్తున్న దీర్ఘకాలిక సమస్యలైన 370 ఆర్టికల్ రద్దు,ముస్లిం మైనార్టీ ఆడపడుచుల ఎదలో పిడిబాకులా తయారైన త్రిపుల్ తలాక్ వివాదం, అంతర్గత తీవ్రవాదం,అంతర్జాతీయ ఉగ్రవాదం వంటి సమస్యలు పరిష్కరించబడ్డాయన్నారు.500 ఏళ్లుగా ఎదురుచూస్తున్న మెజార్టీ ప్రజలైన హిందువుల చిరకాల వాంఛ రామ మందిరం నిర్మాణం సకారమైందన్నారు.మోడీ పాలనలోనే భారతదేశం అంతర్జాతీయంగా 11వ స్థానం నుండి 5వ స్థానానికి ఎగబాకిందని ఈ ఐదు సంవత్సరాల కాలంలో మూడవ స్థానానికి చేరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.కొల్చారం మండలంలో బిజెపి బలాన్ని మెరుగుపరుచుకుంటూ ఈ పార్లమెంట్ ఎన్నికల్లో రెండవ స్థానం సాధించిందన్నారు.జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద వచ్చిన నిధులతోనే గ్రామాలు అభివృద్ధి చందా అన్న విషయం గ్రహించిన ప్రజలు బిజెపికి పట్టం కట్టారన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దయాకర్ గౌడ్,ప్రధాన కార్యదర్శి రాజేందర్ గౌడ్,పి.హరీష్,పల్లె రవికాంత్,నాయకులు యాదగిరి,రంగంపేట గ్రామ బిజెపి అధ్యక్షుడు గిరి, సంతోష్,సంగమేశ్వర్,సాయిలు,భూపాల్,ఆయా గ్రామాల శక్తి కేంద్రం ఇన్చార్జులు,బూత్ అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చేవెళ్ల పార్లమెంట్ కొండాదే..




**రాజేంద్రనగర్,జూన్ 04:** చేవెళ్ల పార్లమెంట్ స్థానాన్ని బీజేపీ కైవసం చేసుకుంది.బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి భారీ ఘన విజయం సాధించారు.సమీప కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ రంజిత్ రెడ్డిపై కొండా విశ్వేశ్వర్ రెడ్డి 172,8973 లక్షల ఓట్ల మెజార్టీతో గెలుపొందారు.ఈ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి 8,09,882 లక్షల ఓట్లతో విజయం సాధించగా,కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్ రెడ్డికి 6,36,985 లక్షల ఓట్లతో ద్వితీయ స్థానంలో నిలిచారు.ఇకపోతే బీఆర్ఎస్ నుంచి బరిలో దిగిన కాసాని జ్ఞానేశ్వర్‌కు 1,78,968 ఓట్లతో తృతీయ స్థానంలో నిలిచారు.బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి తొలి రౌండ్ నుంచి చివరి వరకు ప్రతి రౌండ్ లోనూ ప్రత్యర్థి కాంగ్రెస్ అభ్యర్థి కంటే అధిక్యత కనబరిచారు.పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలో హస్తం పార్టీ కంటే అత్యధిక ఓట్లు సాధించారు.కౌంటింగ్ పూర్తయిన అనంతరం జిల్లా కలెక్టర్,ఎన్నికల రిటర్నింగ్ అధికారి శశాంక,ఇతర ఎన్నికల అధికారుల చేతుల మీదుగా చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థిగా గెలుపొందిన ధ్రువీకరణ పత్రాన్ని అందుకున్నారు.

# చేవెళ్లలో కొండా విశ్వేశ్వరెడ్డి ఘన విజయం.

## .సిట్టింగ్ ఎంపీకీ ఘోర పరాజయం



**రాజేంద్రనగర్,జూన్ 04:** తెలంగాణలో లోక్ సభ ఎన్నికల్లో ఆసక్తికర ఫలితాలు నమోదయ్యాయి.ఈ క్రమంలోనే చేవెళ్ల లోక్ సభలో బీజేపీ,కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల మధ్య హెూరాహెూరీ పోటీ జరగ్గా..ఆసక్తికర పోరులో కొండా విశ్వేశ్వరెడ్డి ఘన విజయం సాధించారు.కాంగ్రెస్ అభ్యర్థి రంజిర్ రెడ్డిపై 172,897 ఓట్ల మెజార్టీతో కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలుపొందారు.కాగా..మొదటి రౌండ్ నుంచి కొండా విశ్వేశ్వర్ రెడ్డి..ఆధిక్యం ప్రదర్శిస్తూనే వచ్చారు. మొత్తంగా కొండాకు 809882 ఓట్లు పోలయ్యాయి. కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్ రెడ్డికి 636985 ఓట్లు పోలవగా..బీఆర్ఎస్ నుంచి బరిలో దిగిన కాసాని జ్ఞానేశ్వర్‌కు 178968 ఓట్లు వచ్చాయి. తెలంగాణలోని 17 లోక్‌సభ నియోజకవర్గాల్లో చేవెళ్ల ఒకటి.చేవెళ్ల లోక్ సభ స్థానం నుంచి ఈసారి మూడు ప్రధాన పార్టీల నుంచి అభ్యర్థులు బరిలో నిలవగా.. ప్రధానంగా కాంగ్రెస్,బీజేపీ అభ్యర్థుల మధ్యే పోటీ నెలకొంది.గత ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ నుంచి పోటీ చేసి గెలిచిన రంజిత్ రెడ్డి..ఈసారి కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో దిగగా..గతంలో బీఆర్ఎస్ ఎంపీగా గెలిచిన కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఈసారి బీజేపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు.ఇక..బీఆర్ఎస్ అభ్యర్థిగా మాజీ టీటీడీపీ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ బరిలో నిలిచారు.బీసీ సామాజిక వర్గానికి చెందిన ఓట్లు తమకు పోలవుతాయని కాసాని జ్ఞానేశ్వర్, బీఆర్ఎస్ నేతలు భావిస్తున్నారు. నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా 2008లో ఏర్పడిన చేవెళ్ల పార్లమెంట్ స్థానానికి 2009లో తొలిసారి ఎన్నిక జరిగింది.అంతకుముందు పశ్చిమ రంగారెడ్డి జిల్లా పరిధిలో ఉన్న చేవెళ్ల,పరిగి, తాండూరు, వికారాబాద్ అసెంబ్లీ నియోజకవర్గాలు హైదరాబాద్ లోక్‌సభ నియోజకవర్గం పరిధిలో ఉండేవి.7 నియోజకవర్గాలతో చేవెళ్ల లోక్‌సభ స్థానాన్ని కొత్తగా ఏర్పాటు చేశారు.చేవెళ్ల లోక్ సభ సెగ్మెంట్‌లో.. చేవెళ్ల, పరిగి, వికారాబాద్, తాండూరు, మహేశ్వరం, రాజేంద్రనగర్,శేరిలింగంపల్లి అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి.చేవెళ్ల పార్లమెంట్ లో మొత్తంగా 2,938,370 ఓటర్లు ఉన్నారు.అందులో 16,57,107 ఓట్లు పోలయ్యాయి.చేవెళ్ల లోక్ సభ స్థానం ఏర్పడిన తర్వత తొలిసారి 2009లో జరిగిన ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి జితేందర్ రెడ్డిపై కాంగ్రెస్ అభ్యర్థి సూదిని జైపాల్‌రెడ్డి గెలుపొందారు.కేంద్ర మంత్రి వర్గంలో పట్టణాభివృద్ధి శాఖ,పెట్రోలియం శాఖ,సాంకేతిక శాఖ మంత్రిగా పదవులు చేపట్టారు.ఆ తర్వాత 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం తొలిసారి జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కార్తీక్‌రెడ్డిపై బీఆర్ఎస్ నుంచి బరిలో దిగిన కొండా విశ్వేశ్వర్ రెడ్డి 70 వేల ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు.ఇక 2019 ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి పోటీ చేసిన రంజిత్ రెడ్డి ఎంపీగా గెలుపొందారు.డిసెంబర్ 2023లో జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అధికారం కోల్పోవటంతో..ఆ పార్టీకి చెందిన జడ్పీ అధ్యక్షురాలు పట్నం సునీతారెడ్డితో పాటు సిట్టింగ్ ఎంపీగా ఉన్న రంజిత్ రెడ్డి పార్టీని వీడి కాంగ్రెస్‌లో చేరిపోయారు. దీంతో చేవెళ్ల రాజకీయాలు ఆసక్తికరంగా మారాయి..

## వైభవంగా రేణుక మాతా అభిషేకం.






అమ్మా రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో అందరు చల్లగా ఉండాలని పాల్వంచ మౌనిక కృష్ణగౌడ్ దంపతులు కోరుకున్నారు.అమ్మను నమ్ముకుని చేసిన పనులు సత్ఫలితాలనిస్తాయని పేర్కొన్నారు. మండల కేంద్రం కొల్చారంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తృతీయ వార్షికోత్సవం అనంతరం 23వ మంగళవారం శ్రీ రేణుకా ఎల్లమ్మ ఆలయంలో పాల్వంచ మౌనిక కృష్ణగౌడ్ దంపతులచే శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో అభిషేక,అలంకరణ,అర్చన కార్యక్రమం నిర్వహించగా చల్లూరి కృష్ణ శర్మ, సాగరికల మంత్రోచ్ఛహరణల మధ్య ఘనంగా జరిపారు.భక్తులు అధిక సంఖ్యలో హాజరై తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో రామాగౌడ్, పాపగౌడ్ ,కిరణ్ గౌడ్, లక్ష్మినారాయణ గౌడ్, సుధాకర్ గౌడ్ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## మెదక్‌లో బీజేపీ అభ్యర్థి రఘునందన్ రావు ఘన విజయం



మెదక్ పార్లమెంట్ స్థానాల్లో ఉత్కంఠ పోరు కొనసాగింది.కాగా మెదక్ పార్లమెంట్ నియోజకవర్గంలో కాంగ్రెస్,బీజేపీ,బీఆర్ఎస్ పార్టీల మధ్య ఆదిక్యం నువ్వా నేనా అన్నట్లు కొనసాగింది. రౌండ్ రౌండ్ కి మారిన ఆధిక్యంతో అభ్యర్థుల గుండెల్లో దడపుట్టించింది.కాగా చివరి 10 రౌండ్లలో బీజేపీకీ స్పష్టమైన మెజారిటీ లభించింది.దీంతో ఎట్టకేలకు రఘునందన్ రావు 37,543 ఓట్ల మెజారిటీతో సమీప కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు పై విజయం సాధించారు.ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ మొత్తం 8 స్థానాల్లో విజయం సాధించి అధికార కాంగ్రెస్ కు షాక్ ఇచ్చిందనే చెప్పుకొవాలి..

## నైతిక విజయం కాంగ్రెస్ దే..

అర్ఎస్,బీజేపీ కుమ్మక్కై బీసీ బిడ్డపై కుట్ర చేశాయి.

కాంగ్రెస్ కి ఓటేసిన ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటా .. నీలం మధు



**కొల్చారం,వాస్తవ నేస్తం:** మెదక్ పార్లమెంట్ ఎన్నికలలో స్వల్ప తేడాతో ఓటమి చెందిన నైతిక విజయం కాంగ్రెస్ పార్టీ దేనని ఆ పార్టీ అభ్యర్థి నీలం మధు అన్నారు.మంగళవారం పార్లమెంట్ ఫలితాలు అనంతరం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ...బిజెపి,బీఆర్ఎస్ పార్టీలు చీకటి ఒప్పందంలో భాగంగా ఒక్కటై బీసీ బిడ్డను ఓడించడానికి కుట్ర చేశారని ఆరోపించారు.రెండు పార్టీల అంతర్గతంగా ఒప్పందంతో బిజెపి అభ్యర్థిని గెలిపించారని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ బీసీ బిడ్డకు అవకాశం కల్పిస్తే ఓర్వలేక కుట్రలు పన్నారన్నారు. అయినా ప్రజలు ఆ పార్టీల కుట్రలను తిప్పికొడుతూ తనకు నైతిక విజయం అందించేలా ఓట్లను వేశారన్నారు.ఇందిరమ్మ ప్రాతినిధ్యం వహించిన మెదక్ పార్లమెంట్ నుంచి తనకు ఎంపీ అభ్యర్థిగా అవకాశం కల్పించిన కాంగ్రెస్ అగ్ర నేతలు సోనియా గాంధీ,రాహుల్ గాంధీ, మల్లికార్జున కార్గే,రాహుల్ గాంధీతో పాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రులు కొండా సురేఖ,దామోదర రాజనర్సింహలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## టిడిపి విజయంతో కమ్మ సంఘం ఆధ్వర్యంలో సంబురాలు



**వాస్తవ నేస్తం,కోటగిరి:** ఆంధ్రప్రదేశ్ రాష్టంలో టీడీపీ కూటమి అఖండ మెజారిటీతో విజయం సాధించడంతో నిజామాబాద్ జిల్లా కోటగిరి మండల కేంద్రంలోని ఎన్టిఆర్ విగ్రహం వద్ద కమ్మ సంఘం ఆధ్వర్యంలో ఎన్టిఆర్ విగ్రహంనికి పూలమాలలు వేసి బాణా సంచాలు పేల్చి సంబురాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కమ్మ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు వెనిగళ్ళ సునీల్ కుమార్, వల్లేపల్లి శ్రీనివాస్, కొల్లూర్ కిషోర్,కొట్టం మనోహర్, గంగాధర్ దేశాయి, బర్ల మధు,ఆనంద్, సలీం, అరవింద్,తదితరులు పాల్గొన్నారు.

## సురేష్ శెట్కార్ గెలుపుతో అంబారాన్ని ఆంటీనా సంబరాలు



వాస్తవ నేస్తం,కోటగిరి: జహిరాబాద్ కాంగ్రెస్ పార్టీ భారీ మెజారిటీతో విజయం సాధించడంతో పోతంగల్ మండలంలోని కల్లూరు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ శెట్కార్ గెలుపుతో కాంగ్రెస్ పార్టీ నాయకులు బాణా సంచాలు పేల్చి సంబురాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు హన్మంత రావు పటేల్,బూత్ అధ్యక్షులు గుంటుకు శ్రవణ్,సాయిలు,చెన్నూర్ రాంరెడ్డి,పాశం సాయిలు,రాజయ్య,సాయిలు,తదితరులు పాల్గొన్నరు.